# భగీరథ నీళ్లు మాయం..



పనిచేయని మిషన్ భగీరథ నీటి ట్యాంక్, బోరుబావి ద్వారా నీళ్లు వదిలే పురాతన ట్యాంక్

- బీఆర్ఎస్ హయాంలో కొత్త ట్యాంక్ నిర్మాణం
- అధికారుల నిర్లక్ష్యంతో మరుగన పడిన వైనం

నవాబుపేట, ఏప్రిల్ 4: తెలంగాణ రాష్ట్రం సాధించిన రథసారథి కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో గ్రామాల్లో నీటి సమస్యను తీర్చాలనే సద్దుదేశ్యంతోనే మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చి ఆడబిడ్డలకు నీటి సమస్య లేకుండా చేశారు. దీంతో గ్రామాల్లోని ప్రతీ ఇంటి ఎదుట ఉదయం పూట కావాల్సినన్ని మిషన్ భగీరథ నీళ్లు వచ్చేవి. ఇప్పుడు ఆ ఆనందమే లేకుండా పోయిన దృశ్యం మండల పరిధిలోని మైతాబ్‌ఖాన్ గూడ గ్రామంలో కనిపిస్తున్నది. మండలంలోని అన్ని గ్రామాలకు ఇచ్చిన్నట్లుగానే మైతాబ్‌ఖాన్ గూడ గ్రామానికి కూడా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చారు. భగీరథ నీటిని గ్రామానికి సరఫరా చేయడానికి ఒక వాటర్ ట్యాంక్‌ను కూడా కట్టించింది కేసీఆర్ ప్రభుత్వం. దీంతో కొన్నేండ్లు నీరు బాగానే వచ్చిన కూడా రానురాను భగీరథ నీటి సరఫరా మాయమవుతున్నట్లుగా పూర్తిగా బంద్ అయింది. దీంతో సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ కింద ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోరు బావిని తవ్వించి ఆ నీటిని తెలంగాణ రాష్ట్రం రాకముందు గ్రామానికి చెందిన పురాతనమైన ట్యాంక్‌లోకి వదిలి చాలీచాలన్నట్లు నీటిని వదులుతున్నట్లుగా స్థానికులు ఆవేదన వ్యక్తం జేశారు. మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడానికే ప్రత్యేకంగా నిధులను మంజూరు చేసి కొత్తగా ట్యాంక్‌ను కట్టించినా అధికారుల, గ్రామ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతోనే ట్యాంక్ మరుగున పడిందని వాపోయారు. దాన్ని స్థానంలో కొత్తగా మరో ట్యాంక్‌ను నిర్మించి నూతనంగా ఇంకో ట్యాంక్ మొత్తం రెండు ట్యాంక్‌లను నిర్మిస్తే నీటి సమస్య రాదు . ప్రతీ ఇంటికి సంపు, కొన్ని ఇండ్ల ఎదుట బోర్లు తవ్వించుకుంటూ మరి కొందరూ ఒకరి ఇంటి నుంచి మరో ఇంటికీ నీటి పైపులా ద్వారా తెచ్చుకుని తమ ఇబ్బందులను తీర్చుకుంటున్నారు. బోరుబావి నుంచి నీటిని తేవడానికి పైపులు వేసినా అక్కడాక్కడ సరఫరా చేసేందుకు వేసిన పైపు లైన్లు గుంతలు తీసి అసంపూర్తిగానే వదిలివేశారు. ఇప్పటికైనా నీటి సమస్యను తీర్చాలని సంబంధిత గ్రామ, మండల, జిల్లా అధికారులను మైతాబ్‌ఖాన్ గూడ గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు

### బోరు వేసుకున్నాం



కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో అసలు నీటి కొరతనే లేకుండే . చేతిగుర్తు గెలిచిందో అప్పటినుంచి నీటి సమస్య మొదలైంది. మిషన్ భగీరథ నీళ్లు చాలా రుచిగా ఉంటాయి . అవి మొదలు బాగానే వచ్చాయి. ఏమైందో తెలియదు కానీ బోరునీళ్లు, మిషన్ భగీరథ నీళ్లను రెండింటిని ఒకే ట్యాంక్‌లోకి వదిలి సరఫరా చేసే వారు. ఇప్పుడా పరిస్థితి పోయి మొత్తానికి బోరునీళ్లే దిక్కాయినవి. మేం మా ఇంటికాడ బోరు వేసుకున్నాం. గ్రామంలో మాత్రం నీటి సమస్య ఉంది రెండు ట్యాంక్‌లను నూతనంగా నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తే నీటి సమస్య తీరిన్నట్లే. ఇప్పటికైనా కార్యదర్శి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం. – ఈడిగీ గోపాల్, మైతాబ్‌ఖాన్ గూడ గ్రామం

### నీళ్లు ఎపుడోస్తాయో తెలియదు



మా ఇంటి ఎదుట ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ వేశారు కానీ వాటిలోనుంచి బోరు నీళ్లే వస్తాయి. మిషన్ భగీరథ నీళ్లు అసలే రావు. నీటి కోసం చాలా ఇబ్బందులు పడు తున్నాం. మా ఊరిలో ఉన్న జనాభాకు ఒకటే ట్యాంక్ ఉంది అది కూడా చాలా సంవత్సరాల క్రితంది, కొత్తగా కట్టిన ట్యాంక్ మాత్రం ఎప్పుడు కూలుతుందో ఎవ్వరికీ తెలియదు అది పని చేయడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో రెండు ట్యాంక్‌లు నిర్మించి తాగునీటి సరఫరా చేస్తే బాగుండు.

–మంగ మాణేమ్మ

## కొట్టంగుట్ట తండాలో నీటి సమస్య

మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన తండా వాసులు



మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన కొట్టంగుట్ట తండావాసులు

వికారాబాద్, ఏప్రిల్ 4: కొట్టంగుట్ట తండాలో వారం రోజుల నుంచి నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని తండా వాసులు, సీపీఎం జిల్లా కార్యదర్శి మహిపాల్ తెలిపారు. శుక్రవారం కొట్టంగుట్ట తండాలో నీటి సమస్య పరిష్కరించాలని వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని డీఈకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గెరిగెట్‌పల్లి 11 వార్డులో ఉన్న కొట్టంగుట్ట తండాలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తండాలో 60 ఇండ్లు ఉన్నాయని, తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వచ్చిన నీరు ప్రజలకు పూర్తి స్థాయిలో సరిపోవడం లేదని మండిపడ్డారు. ఇకనైనా స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో తండా వాసులు శ్రీనివాస్, రమేశ్, గోపాల్, రాజు తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు



వేదిక్ విశిష్ఠ పాఠశాల పక్కన, ప్రధాన రోడ్డు పక్కన

తాండూరు, ఏప్రిల్ 4: తాండూరు మున్సిపల్ పరిధిలోని ఇంద్రా చౌక్– శివాజీచౌక్ మార్గంలోని ప్రధాన రహదారిపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదంగా మారాయి. మండుటెండల్లో చిన్నచిన్న సమస్యలు ఏర్పడినప్పుడు వాటి నుంచి వచ్చే మిరుగులతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వేదిక్ విశిష్ఠ పాఠశాల, వ్యాపార సముదాయాల పక్కనే చేతికందే ఎత్తులో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదంగా ఉన్నది. దానిచుట్టూ కంచె ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లకు వెంటనే కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఐదు తరగతులు..ఒకే గది



పాఠశాల వరండాలో కూర్చున్న విద్యార్థులు

కొడంగల్, ఏప్రిల్ 4: మండలంలోని హుస్సేన్‌పూర్ గ్రామ పాఠశాలలో ఐదు తరగతులకు ఒకే గదిలో విద్యార్థులకు బోధన జరుగుతుంది. రెండు గదులు ఉన్నప్పటికీ ఓ తరగతి గది పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ గదిని మూసివేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. గురువారం సాయంత్రం అకాల వర్షం కారణంగా ప్రస్తుతం ఉన్న ఆ ఒక్క తరగతి గది కూడా పూర్తిగా వర్షపు నీటితో తడిసి పోవడంతో పాఠశాల వరండాల్లో విద్యార్థులను కూర్చోబెట్టారు. శిథిలావస్థలకు చేరుకున్న గదిని కూల్చివేయడంతో పాటు నూతనంగా తరగతి గదులను నిర్మించి విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మురుగు కాల్వలు నిర్మించాలి



గ్రామంలో ఇండ్ల మధ్య పారుతున్న మురుగు నీరు

ధారూరు, ఏప్రిల్ 4: మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఏర్పడింది. మురుగు కాలువలు లేకపోవంతో ఎక్కడపడితే అక్కడ మురుగు నీరు నిలిచి పోయి ఇబ్బందిగా పారుతున్నది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పక్కన అపరిశుభ్రంగా తయారైంది. గ్రామంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మట్టి ని తరలిస్తే కఠిన చర్యలు



యాలాల, ఏప్రిల్4: అక్రమ మట్టి రవాణాపై ఉక్కుపాదం మోప నున్నట్లు ఎస్‌ఐ గిరి హెచ్చరించారు. శుక్రవారం యాలాల మండల పరిధిలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో గల డబుల్ బెడ్‌రూంల వెనక అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారన్న సమాచారం మేరకు మట్టిని తరలిస్తున్న ఎనిమిది టిప్పర్‌లతో పాటు హిటాచీని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

హత్యకు గురైన మహిళ

## చౌదర్‌పల్లివాసిగా గుర్తింపు

పెద్దేముల్, ఏప్రిల్ 4: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన విషయం విధితమే. కాగా ఆ మహిళ ఎవరు అనేది పోలీసులు నిర్ధారించారు. వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట్ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన యశోదగా గుర్తించారు. యశోద పెద్ద కుమారుడు ఈ విషయాన్ని నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా క్రీడా దినోత్సవం..



పూడూరు, ఏప్రిల్ 4: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలోనూ తమ నైపుణ్యం ప్రదర్శించాలని హెచ్‌ఎం ఝరీనాబేగం పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల పరిధిలోని అంగడి చిట్టంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను క్రీడల్లో ఆకర్షితులను చేయుట, శారీరకంగా, మానసికంగా ఎదుగుదల కోసం క్రీడా దినోత్సవం జరుపుకుంటునట్లు తెలిపారు. క్రీడలతో విద్యార్థులు ఉత్సహంగా ఉంటూ విద్యపై కూడా దృష్టి పెడుతారని అన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవీన్, మాజీ ఉప సర్పంచ్ బి.రవి, డైరెక్టర్ చెన్నయ్యగౌడ్, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్లు వి.రాములు, సి.రవి ఉన్నారు.



యాలాల, ఏప్రిల్4: మండల అభివృద్ధే ధ్యేయంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జుంటుపల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయ సమీపంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించి మాట్లాడారు.

## ఘనంగా రాకంచర్ల కీర్తనల పారాయణం

పూడూరు, ఏప్రిల్ 4: శ్రీ లక్ష్మీనరసింహ్మా దేవాలయ ఆవరణలో భగవత్‌గీత, రాకంచర్ల కీర్ధనల పారాయణం గత ఐదు రోజులుగా వేంకటదాస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం రాకంచర్ల సత్సంగ మండలి ఆధ్వర్యంలో 500ల రాకంచర్ల కీర్తనల సంపూర్ణ పారాయణంతో పాటు ప్రత్యేక పూజలు యజ్ఞాలు, భజనలు పూర్తి చేశారు. దైవభక్తిపై పలువురు వక్తలు ప్రసంగాలు చేశారు. సోమన్‌గుర్తి రఘురాంరెడ్డి అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించారు. అందరు భక్తి మార్గం అవలంభించి సంతోషాన్ని పొందాలని సూచించారు.

## ఏక రూప దుస్తులు సమయానికి అందించాలి



ఏకరూపదుస్తులకు సంబంధించిన క్లాత్‌ను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

కులకచర్ల, ఏప్రిల్ 4 : ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన ఏకరూప దుస్తులను కుట్టించి సమయానికి అందజేయాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈవో అబీబ్‌హైమద్ తెలిపారు. శుక్రవారం కులకచర్ల మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ప్రభుత్వం ద్వారా వచ్చిన ఏకరూప దుస్తులకు సంబంధించిన క్లాత్‌ను మహిళా సంఘాల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న టైలర్లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభానికి ముందుగానే టైలర్లు దుస్తులను కుట్టించి పాఠశాలలకు అందజేయాలన్నారు.మండ లంలో 65 పాఠశాలల్లో 4340 మంది విద్యార్థులు ఉండగా బాలికలు 2130 మంది, 2210 మంది బాలురు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభ పాల్గొన్నారు.



పరిగి, ఏప్రిల్ 4 : పరిగి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో సీఐ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులు తప్పనిసరిగా ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్సు కలిగియుండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సీఐ సూచించారు. ఇకమీదట ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీపీవోగా వెంకటేశ్వర్లు




వికారాబాద్, ఏప్రిల్ 4 : వికారాబాద్ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారిగా జి. వెంకటే శ్వర్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సీపీవోగా పని చేసిన టి.అశోక్ జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతిపై రాష్ట్ర కార్యాలయానికి బదిలీ అయ్యారు. డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన జి.వెంకటేశ్వర్లు వికారాబాద్ జిల్లా సీపీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జి.వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి పూల మొక్క అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
LAND FOR SALE
★ 20 గుంటల భూమి వికారాబాద్‌కు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్నది. ఫామ్‌హౌస్‌కు మరియు ప్లాటింగ్‌కు ఉపయోగపడుతుంది. ధర: కోటీ 20 లక్షలు. సిట్టింగ్‌లో కొంత తగ్గుతుంది. Ph: 8309240590.
NT-336457

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



పరిగి, ఏప్రిల్ 4: ఆర్టీసీ పరిగి డిపో నూతన మేనేజర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సుఖేందర్‌రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను డిపోమేనేజర్ సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.



పరిగి, ఏప్రిల్ 4: పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో శుక్రవారం రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, నాయకులు వెంకట్రాములు, వెంకట్‌రెడ్డి, మాణిక్యం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పెంటారెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస్, నాభి, వెంకటయ్య, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలలో విద్యార్థుల ప్రతిభ



పరిగి, ఏప్రిల్ 4 ః గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పరిగి మండలం బసిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాల విద్యార్థులు గురుకులంలో 5వ తరగతి ప్రవేశానికి సంబంధించి 10 మంది ప్రవేశ పరీక్షకు హాజరవగా 8 మంది అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన అవంతిక, మోక్ష, శ్రీదేవి, నవ్యశ్రీ, శ్రీనాథ్, శివప్రసాద్, లావణ్య, హర్షవర్దన్‌లు గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశానికి అర్హత సాధించారని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

### నలుగురు విద్యార్థులకు గురుకులాల్లో సీట్లు

తాండూరు రూరల్, ఏప్రిల్ 4: తాండూరు మండలం, రాంపూర్ తండాలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులు గురుకులాల్లో సీట్లు సాధించారని హెచ్‌ఎం కోస్గి మనోహర్ తెలిపారు. గిరిజన తండాల్లో చదువుకుంటూ గురుకులాల్లో సీట్లు సాధించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. చౌహాన్‌నిత్య, మూడవత్ సాయి, కిరణ్, కెతావాత్ అజయ్‌లు సీట్లు సాధించారు. పాఠశాల ఏపీసీ చైర్మన్ అనూషభాయ్ అభినందిస్తూ విద్యార్థులను సన్మానించారు.



## ఇంటిపన్ను వసూలుకు ప్రశంసాపత్రం




పరిగి, ఏప్రిల్ 4: 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటిపన్ను వసూలులో పరిగి మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో 27వ స్థానం, జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలవడంతో హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సీడీఎంఏ శ్రీదేవి చేతులమీదుగా మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య ప్రశంసాపత్రం అందుకున్నారు. ఉద్యోగులందరి కృషితోనే ఇంటిపన్ను వసూలు సాధ్యమైందని, 2025–26 సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నెలలో ఇంటిపన్ను చెల్లించినయెడల 5శాతం రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఇన్‌చార్జి వైద్యాధికారిగా కిరణ్‌కుమార్



కులకచర్ల, ఏప్రిల్ 4: కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జి వైద్యాధికారిగా కిరణ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పరిగిలో వైద్యునిగా పని చేస్తున్న కిరణ్‌కుమార్‌ను జిల్లా అధికారులు కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడిగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్‌ను మార్కెట్ కమిటి చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, నా యకులు గోపాల్‌గౌడ్, కృష్ణారెడ్డి, వెంకటయ్యగౌడ్, శివకుమార్‌గౌడ్‌లు సన్మానించారు.

## బాధితుడికి ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తా

కొడంగల్, ఏప్రిల్ 4: మండలంలోని ఖాజాఅహ్మద్‌పల్లి గ్రామానికి చెందిన పకీరప్పకు చెందిన మేకలు, గొర్రెలు గురువారం మృతి చెందడంతో శుక్రవారం తహసీల్దార్ విజయ్‌కుమార్ పరిశీలించారు. ఒకేసారి 23 మేకలు, గొర్రెల పిడుగు పాటుకు మృతి చెందడం చాలా బాధకరమని, రైతు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయం అందించే దిశగా కృషి చేస్తామని తహసీల్దార్ రైతుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తుడు ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

O/o జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం & ఎక్స్ ఆఫీషియో
డి.పి.ఓ., వికారాబాద్ జిల్లా.

పత్రికా ప్రకటన

వికారాబాద్ జిల్లాలోని Bomraspet, Doulthabad, Dudyal, Kodangal మండలాల (112) పాఠశాలలకు కావలసిన Computer Tables (265), Computer Chairs (265), Head set with Mic (300) సరఫరా చేయుటకుగాను అర్హతగల వారి నుండి సీల్డ్ టెండర్లను ఆహ్వానించనైనది. Items వివరాలు ఈ క్రింది విధంగా సరఫరా చేయవలెను:

| Name of the Item | No. of Items Required |
| --- | --- |
| Computer Chairs | 265 |
| Computer Tables | 265 |
| Head set with Mic | 300 |

■ టెండర్ షెడ్యూల్ ఫారం ధర: **రూ. 1,000/-**, ■ టెండర్ ప్రారంభ తేది: **07-04-2025**, ■ టెండర్ ముగింపు తేది: **09-04-2025**, ■ టెండర్ డిపాజిట్ ధర: **రూ. 50,000/-** (టెండర్ పొందని వారికి డి.డి. వెంటనే తిరిగి ఇవ్వబడును), ■ టెండర్ ఫారములు తెరచు తేది: **10-04-2025, మధ్యాహ్నం 02.00 గంటలకు.**

జిల్లా విద్యాశాఖాధికారి, వికారాబాద్ జిల్లా కార్యాలయం పనివేళలో **రూ. 1,000/-** చెల్లించి టెండర్ ఫారంను పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లను, డిపాజిట్ అమౌంట్ **రూ. 50,000/- ''జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, సమగ్ర శిక్షా, వికారాబాద్''** పేరిట డి.డి.ని తీసి, ఫారమునకు జతచేసి, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో **తేది: 09-04-2025 సాయంత్రం 04.00 గం.లోపు** టెండరు బాక్సులో వేయవలెనని కోరనైనది.

సం/– జిల్లా విద్యాశాఖాధికారి & ఎక్స్ ఆఫీషియో,
డి.పి.ఓ., వికారాబాద్ జిల్లా.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962